RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి177 పేజీలు 04శుక్రవారం12డిసెంబర్ 2025

## కాంగ్రెస్ మద్దతుదారులు
# ఘనవిజయం



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలవడం, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని టీపీసీసీ చీఫ్మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు. సర్పంచ్ ఎన్నికల తొలి విడత ఫలితాలు, ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామీణ స్థాయిలో ఏర్పడిన అనుకూల వాతావరణానికి అద్దం పడుతున్నాయని, ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకమన్నారు



### మృతి చెందిన అభ్యర్థి
# సర్పంచ్‌గా గెలుపు


మన సాక్షి గొంతుక డెస్క్ గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల్లో మరణించిన వ్యక్తి గెలుపొందారునామినేషన్ వేసి గెలుపుపై ధీమాతో ఉన్న మురళి డిసెంబర్ 5వ తేదీన హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. డిసెంబర్ 11 గురువారం ఎన్నికలు జరుగగా.. మురళి భౌతికంగా లేకున్నా సరే చింతల్ టాన ప్రజలు మాత్రం జై కొట్టారు.



### ప్రయాణికులకు క్షమాపణలు
# చెప్పిన ఇండిగో

మన సాక్షి గొంతుక డెస్క్ విమానాలు రద్దు కావడం, ఆలస్యమవ్వడంపై ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఈ భారీ కార్యాచరణ వైఫల్యానికి గల మూల కారణాలను గుర్తించేందుకు బయటి సాంకేతిక నిపుణులతో దర్యాప్తు జరిపిస్తామని సంస్థ ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా గురువారం ప్రకటించారు.

# పల్లె పోరులో కాంగ్రెస్ ఆధిక్యం..







మన సాక్షి గొంతుక డెస్క్ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో కాంగ్రెస్ ముందంజలో ఉంది. కాగా ఈ ఎన్నికలో పలు ఆసక్తికర ఘటనలు చోటుచేసుకున్నాయి.తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో మొదటిదశలో 3834 సర్పంచ్ పదవులతో పాటు 27,678 వార్డుసభ్యులకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నిక జరుగింది. మొత్తంగా 56,19,430 మంది ఓటర్లు ( 27,41,070 పురుషులు, 28,78,159 స్త్రీలు 201 ఇతర్లు) ఓటర్లు ఉన్నారు. వీరిలో కాంగ్రెస్ 1433 స్థానాల్లో, బీఆర్ఎస్ 826 స్థానాల్లో, బీజేపీ 142 స్థానాల్లో విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల్లో మొత్తం 395 మంది ఏకగ్రీవాలుగా నిలిచారు. వారిలో కాంగ్రెస్ మద్దతు దారులు 303 మంది, బీఆర్ఎస్ మద్దతుదారులు 47 మంది, బీజేపీ మద్దతుదారులు 6, ఇతరులు 39 మంది ఏకగ్రీవంగా నిలిచారు. దీంతో మొత్తంగా కాంగ్రెస్ 1736 స్థానాల్లో, బీఆర్ఎస్ 873 స్థానాల్లో, బీజేపీ 148 స్థానాల్లో, ఇతరులు 393 స్థానాలను కైవసం చేసుకున్నాయి.

# పవన్ కు మంత్రుల అభినందనలు



మన సాక్షి గొంతుక డెస్క్ రహదారుల అభివృద్ధికి మహర్దశ వచ్చింది. పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 157 నియోజకవర్గాల్లో మొత్తం 1299 రహదారి నిర్మాణ-మరమ్మతు పనులను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.26 జిల్లాలలో 4007 కిలో మీటర్ల రోడ్లను పటిష్టపరిచే ప్రణాళికను రూపొందించగా, 'పల్లె పండుగ 2.0' పేరిట ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవలే శంకుస్థాపనలు కూడా నిర్వహించారు.క్యాబినెట్ సమావేశానికి ముందు పలువురు మంత్రులు పవన్ కళ్యాణ్‌ను కలిసి తమ నియోజకవర్గాల్లో రోడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు

# 100కే టి20 ప్రపంచకప్ టిక్కెట్




మన సాక్షి గొంతుక డెస్క్ ప్రత్యక్షంగా వీక్షించేవారి సంఖ్యను గణనీయంగా పెంచడమే లక్ష్యంగా టిక్కెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ఐసిసి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం నుంచి టిక్కెట్ల అమ్మకాలు ప్రారంభించినట్లు%ొ% కొన్ని వేదికల్లో జరిగే మ్యాచ్‌లకు టికెట్ ధరను రూ.100 నుంచి రూ.1000 వరకు మాత్రమే పరిమితం చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. 10వ టి20 ప్రపంచకప్ టోర్నీ ఇరుదేశాల్లో కలిపి మొత్తం 20 వేదికల్లో జరగనున్నట్లు భారత్‌లో అహ్మద్‌బాద్, చెన్నై, న్యూఢిల్లీ, ముంబయి, కోల్‌కతా ఆతిథ్య నగరాలుగా ఉన్నట్లు పేర్కొంది. అలాగే శ్రీలంకలోని కొలంబో, కాండీ వేదికలుగా ఈసారి మెగా టోర్నీ జరగనున్నట్లు తెలిపింది.

మన సాక్షి
గొంతుక
శుక్రవారం12డిసెంబర్ 2025

## నల్గొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ

# ఎన్నికల పోలింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నల్గొండ జిల్లా నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం, అని శెట్టి దుప్పలపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటిఓటర్లు ఓటు వేసేందుకు చేసిన ఏర్పాట్లు పరిశీలన మాక్ పోలింగ్ తో పోలింగ్ ప్రారంభం. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు ప్రశాంతంగాఓటు హక్కు వినియోగించుకుంటున్నారని జిల్లా కలెక్టర్ వెల్లడి సమస్యత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ.తనతో పాటు, జిల్లా ఎన్నికల పరిశీలకురాలు కొర్ర లక్ష్మి పోలింగ్ వెబ్ క్యాస్టింగ్ ద్వారా పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడి.జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలింగ్ ప్రారంభమైనట్లు సమాచారం.ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ పోలింగ్ పూర్తయిన తర్వాత రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపుకు అన్ని చర్యలు తీసుకున్నాం ముందుగా వార్డుల ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది- జిల్లా కలెక్టర్ వెల్లడి. ఉదయం 8.30 గంటలవరకే సుమారు 20 శాతం పోలింగ్ నమోదైనట్లు అంచనా. గ్రామీణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓటు హక్కు వినియోగించుకొంటున్నారు.కలెక్టర్ వెల్లడించారు

## పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లో విద్యా వసతుల


# అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు

## తీసుకోవాలి అని ఎంపీ వంశీ కృష్ణ డిమాండ్



పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణం.మన సాక్షి గొంతుకన్యూఢిల్లీ: పార్లమెంటులో జరిగిన సమావేశంలో ఎంపీ గారు, తమ ప్రాంతంలో ఎస్సీ-ఎస్టి. పిల్లల విద్యా పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ు విద్య హక్కు ు అమలు ప్రస్తుతం వెలవెలబోతున్నదని, పరిస్థితి చాలా దారుణంగా ఉందని పేర్కొన్నారు.ఎంపీ గారు మాట్లాడుతూ:"కాగితాలపై విద్య ఉచితంగా ఉందని చెప్పినా, పెద్దపల్లి తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్య అందుబాటులో లేదు. చిన్నారులు పాఠశాలకు చేరుకోవడానికి కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోంది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వ హాస్టళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి," అని తెలిపారు.నవోదయ, ఎకలవ్య, కేంద్రియ విద్యాలయ, సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని విజ్ఞప్తితమ నియోజకవర్గానికి నవోదయ పాఠశాలను కోరినప్పటికీ, పొరుగు నియోజకవర్గానికి చెందిన విపక్ష ఎంపీ దానిని తమ ప్రాంతానికి తరలించారని ఎంపీ పారు మండిపడ్డారు."ఇలాంటి పక్షపాత నిర్ణయాలు విద్యా అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. లిధర్మపురి ప్రాంతానికి నావోదయ పాఠశాలను తక్షణం ఆమోదించాలి,అని డిమాండ్ చేశారు.పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అభివృద్ధికి ఒక ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఒక కేంద్రియ విద్యాలయ్, ఒక సైనిక్ స్కూల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.విద్యే సమానతకు దారి అంబేద్కర్ ఉదాహరణవిద్య దేశంలో అతిపెద్ద సమానతను తీసుకొచ్చే శక్తి. విద్యతోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం మారింది. అదే అవకాశం పెద్దపల్లి లో నీ ప్రతి ఎస్సీ-ఎస్టి.పిల్లవాడికి కూడా దక్కాలి," అని ఎంపీ అన్నారు. తమ ప్రాంతంలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఇది మా బాధ్యత, మా పోరాటం, మా వాగ్దానం

# పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ని ఆన్ డ్యూటీ గా గుర్తించాలి.




సింగరేణి మైన్స్ ఏరియా. మన సాక్షి గొంతుకగోదావరిఖని సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు.పంచాయతీ ఎన్నికల్లో విధులకు హాజరయ్యే సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ని ఆన్ డ్యూటీ గా పరిగణించాలని కోరుతూ ఆర్జీ వన్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి కి గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు సెక్యూరిటీ సిబ్బంది తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .లఈ సందర్భంగా ఎల్లా గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి ఓ.డి కాని,మస్టర్ కాని ఇప్పించాలని, స్పెషల్ లీవ్ వల్ల వారు నష్ట పోతారని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్స్ చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ ల తో పాటు ఎస్ అండ్ పి సి ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి, మహేందర్, ప్రసాద్ కుమార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ప్రధాన రోడ్డు నిర్మాణానికి అడ్డంగాఉన్నభారీవృక్షాలను,సోలార్, విద్యుత్ పోల్స్ ను తొలగించాలి.



గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకరామగుండం.కార్పొరేషన్ ఏరియా.సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్. నగర పాలక సంస్థ పరిధిలోని తొమ్మిదో డివిజన్ జనగామ లో ప్రధాన రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న భారీ వృక్షాలను, సోలార్ పోల్స్ మరియు విద్యుత్ పోల్స్ ను తొలగించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో కార్పొరేషన్ అధికారులను కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా జనగామ ప్రజలు ఇట్టి రోడ్డు అధ్వాన్నంగా ఉందని కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరిన మేరకు కార్పొరేషన్ అధికారులు గత పది రోజుల క్రితం రోడ్డు నిర్మాణం చేపట్టారని ఆయన పేర్కొన్నారు. పాత రోడ్డు 20 ఫీట్లు ఉండగా దాన్ని 30 ఫీట్లు గా పెంచి రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టారని ఆయన అన్నారు. ఇట్టి రోడ్డు కు ఇరువైపులా ఐదు ఫీట్ల వెడల్పు తో కంకర చూర నింపుతున్నారని, ఇందులో సోలార్ పవర్ లైటింగ్ పోల్స్, విద్యుత్ పోల్స్ తొలగించకుండా, భారీ వృక్షాలను తొలగించకుండా కంకరను నింపుతున్నారని దీని వల్ల రోడ్డు నిర్మాణం లోప భూయిష్టంగా ఉందని ఆయన తెలిపారు. కనుక కార్పొరేషన్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న సోలార్ పవర్ లైటింగ్ పోల్స్, విద్యుత్ పోల్స్ మరియు భారీ వృక్షాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.



## గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

# కాంగ్రెస్ అభ్యర్థి తెలుగమల్ల రవీందర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, గ్రామ ప్రజలందరూ ఆదరించి, ఆశీర్వదించి, బ్యాట్ గుర్తు పై ఓటేసి గెలిపిస్తే, గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెలగమల రవీందర్ అన్నారు. గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెలగమల రవీందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడెడ్ల వెంకట్ రెడ్డి, నర్ర భాష, నెర్ర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదు రోడ్డుకు డోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టడం సిగ్గుచేటు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 11 హైదరాబాదు రోడ్డుకు డోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టడం సిగ్గుచేటయిన విషయమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. గురువారం నాడు ఆయన హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల రాజ బహదూర్ గౌర్. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 50% టార్గెట్ విధిస్తూ మన శత్రుదేశం ఆయన పాకిస్థాన్ కు అన్ని విధాలుగా సపోర్ట్ చేస్తూ ఐ లవ్ పాకిస్తాన్ అని ప్రకటించిన ట్రంప్ పేరు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని సర్కార్ ఇలాంటి పిచ్చి పనులు మానుకోవాలని ఆయన హితవు పలికారు.అమెరికాలో ఉన్న భారతీయులు ఇల్లీగల్ అమెరికన్లు అంటూ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చేతులకు కాళ్లకు బేడీలు వేసిన పరమ దుర్మార్గుడు ట్రంప్ అని ఆయన గుర్తు చేశారు. తరచూ భారత దేశ పై విరుచుకుపడుతూ తన కోపాన్ని ప్రదర్శిస్తున్న ట్రంపు ఒక పక్క నరేంద్ర మోడీ తనకు నమ్మదగిన స్నేహితుడని చెబుతూనే మరోపక్క భారతదేశంపై విషం కక్కుతున్న ట్రంప్ యొక్క నిజస్వరూపాన్ని ముఖ్యమంత్రి పరిగణలోకి తీసుకోవాలని హెచ్ వన్ బి వీసాలు హఠాత్తుగా రద్దు చేశాడని అందువల్ల అనేకమంది తమ ప్రయాణ ప్రణాళికకు మార్చుకోవాల్సి వచ్చిందని అతని పేరు ట్రంప్ కాదు కంపు అని దేశవ్యాప్తంగా ప్రచారం జరుగుతుందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలనిమైనర్ బాలికల పట్ల లైంగిక వేధింపులకు గురి చేశాడనే నేరారోపణతో ట్రంప్ పై కోర్టులో కేసు నడుస్తున్నదని ఒకవేళ ఆ నేరం రుజువైతే అప్పుడు పరిస్థితి ఏమిటని అలాంటి నీచ నికృష్టుడి పేరు పవిత్ర తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పెట్టడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు.తక్షణమే ముఖ్యమంత్రి తన తన నిర్ణయం పట్ల పునరాలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి: శేరిగూడెం

# గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి

## మైలారం గంగాభవాని సత్యనారాయణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని శేరిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మైలారం గంగాభవాని సత్యనారాయణ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తాజా మాజీ సర్పంచ్ తన భర్త సత్యనారాయణతో కలిసి గంగాభవాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు మాజీ సర్పంచ్ సత్యనారాయణ ఎంతో కృషి చేశారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని, ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆమె కోరారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి గ్రామ అభివృద్ధికి కృషి చేసే నాయకులను గుర్తించి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని గ్రామస్తుల సమక్షంలో హామీ ఇచ్చారు. తన సతీమణి గంగాభవాని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, మాజీ సర్పంచ్ సత్యనారాయణ కోరారు. గ్రామంలో చేసిన అభివృద్ధి సేవ కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకోవాలని కోరారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే పథకాలు చేరేలా కృషి చేస్తానన్నారు. ఇంటింటికి తిరుగుతూ గంగాభవానికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ సర్పంచ్ సత్యనారాయణ కోరారు.



# నీలం విజయలక్ష్మి కి బ్రహ్మరథం పడుతున్న గ్రామ ప్రజలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నీలం విజయలక్ష్మి రాజు కు గ్రామ ప్రజలు ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా నీలం విజయలక్ష్మి రాజు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి ఇల్లు లేని ప్రతినిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత తమదని వారు చెప్పుకొచ్చారు. డ్రైనేజీ రోడ్డు సమస్య నీటి సమస్య ప్రతి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ ఆమె అన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉడుత సంగీత మహేందర్ మాజీ ఉపసర్పంచ్ మానగాని సాంబమూర్తి పిఎసిఎస్ డైరెక్టర్ సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్ మానగాని రాకేష్ ఉడుత మాధవ్ పిట్టల రాజకుమార్ న్యాతకాని ప్రదీప్ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు దురిశెట్టి రాంబాబు మహిళలు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# గ్రామ ప్రజలే నా బలం నా బలగం

## గుంటూరుపల్లి కాంగ్రెస్‌పార్టీ బలపరిచినసర్పంచ్అభ్యర్థి కందిమల్లశ్రీకాంత్

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్): వరంగల్ జిల్లా,సంగం మండలం,గుంటూరు పల్లి గ్రామ అభివృద్ధి కోసం మాకు ఒక అవకాశం ఇవ్వాలని సంగేమ్ మండలం గుంటూరు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల శ్రీకాంత్ గ్రామ ఓటర్లను కోరారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ...నాకు సర్పంచ్ గా పోటీ అవకాశం కల్పించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి కి ధన్యవాదములు ఆయన సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.నా బలం నా బలగం గ్రామ ప్రజలేనని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్క ఓటర్ ను కలుస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.వారి వార్డు నెంబర్లకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లలను కోరారు.

# మహిళలకు అవకాశాలు గౌరవం సమానత్వ దృక్పథం అవసరం: మార్గదర్శి చిట్ ఫండ్ ఎండి శైలజ కిరణ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): మహిళలకు అవకాశాలు, గౌరవం, సమానత్వ దృక్పథం అవసరం అని మార్గదర్శి చిట్ ఫండ్, కళాంజలి ఎండి శైలజ కిరణ్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ఇక్ఫాయ్ కళాశాలలో మహిళల 5.0 అంతర్జాతీయ సదస్సు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శైలజ కిరణ్, ఐఐటి హైదరాబాద్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొ. పి రాజ్యలక్ష్మి హాజరై, ఇక్ఫాయ్ సొసైటీ చైర్ పర్సన్ శోభారాణి యశస్వి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా శైలజ కిరణ్ మాట్లాడుతూ అనేక రంగాలలో మహిళలు అసమాన భారాన్ని మోస్తూనే ఉన్నారని వాక్యానించారు. మార్గదర్శిని రూ. 100 కోట్ల సంస్థ నుంచి రూ. 12 వేల కోట్ల సంస్థగా అభివృద్ధి చేసిన ఘనత తనకే దక్కిందన్నారు. ప్రొ. పి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలు కేవలం ల్యాబ్ దశలో కాకుండా పరిశ్రమల వినియోగం వరకు చేరాలన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్రాల పాఠశాల డీన్ డా. సునీత రావు మాట్లాడుతూ లింగ సమానత్వం పై ఆధునిక చర్చలకు అకాడమిక్ సహకారం చాలా అవసరం అన్నారు.ఉప కులపతి డా. కోటిరెడ్డి మాట్లాడుతూ అసమాన వేతనాలు, భద్రతా సమస్యలు, డిజిటల్ డివైడ్ వంటి అడ్డంకులను తొలగించేందుకు మరిన్ని చర్యలు అవసరం అని సూచించారు. ఐబీఎస్ రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ సదస్సు థీమ్ నేటి మహిళల స్థితిని భవిష్యత్తు అవకాశాలను ప్రతిబింబిస్తోందని చెప్పారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం హెడ్ డా. దీప శ్రీనివాస్ మాట్లాడుతూ లింగ సమానత్వం పై సంభాషణ అనుసంధానం అకాడమిక్ సాకారం కీలకమని పునరుద్ఘాటించారు. రెండు రోజుల సదస్సులో ప్యానల్ డిస్కషన్స్, పేపర్ ప్రజెంటేషన్, వర్క్ షాపులు నిపుణుల సంభాషణ జరుగుతాయన్నారు. 300 కంటే ఎక్కువ అప్స్ట్రాక్టులు అందగా, వాటిలో 200 ఎంపికయ్యాయి. 80 పేపర్లు అందులో 9 అంతర్జాతీయ పేపర్లు ప్రజెంట్ చేయబడతాయి. వన్ స్టెప్ ఏ టైం అనే పుస్తకాన్ని బ్రాండింగ్ డైరెక్టర్ సుధాకర్ రావు, డా. నిశ్చితా ముప్పవరపు విడుదల చేశారు. ఈ సదస్సు మహిళల సాధికారతకు అమలు చేయగల మార్గాలను సూచించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డా. రెడ్డీస్ లేబరేటరీస్, ఏపీఆర్ గ్రూప్, ఐసిఐసిఐ, కెనరా, కోటక్ మహీంద్రా, హెచ్ డిఎఫ్ సి బ్యాంకులు, మారుతి వరుణ్ మోటార్స్, స్విస్ కాసిల్, ఆర్య కన్వెన్షన్, ఏషియా లా హౌస్, మెడికల్ పార్ట్నర్లు ఉన్నారు.




## గ్రామ అభివృద్ధికి నిరంతర సేవకుడిగా పనిచేస్తా బిజెపి అభ్యర్థి రాయి కంటి విజయకుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:మీ వాడిని, మీలో ఒకడిని, మీ మధ్యనే ఉంటున్న వ్యక్తిని, ఆదరించి, ఆశీర్వదిస్తే నంది వనపర్తి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని బిజెపి అభ్యర్థి రాయి కంటి విజయ్ కుమార్ అన్నారు. నందివనపర్తి గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేస్తూ ఫుట్బాల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని, ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి రాయి కంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీరుస్తానని, గ్రామంలో సీసీ రోడ్డుతో పాటు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించే విధంగా, పరిశుభ్రతపై దృష్టి సారించి ఆరోగ్య గ్రామంగా తీర్చి దిగుతానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిధులను మంజూరుకై కృషి చేస్తానని, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ముందుకు వెళ్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

# ప్రజల మధ్యే ఉంటా.. గ్రామానికి సేవ చేస్తా:

## మహాలింగాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):ప్రజల మధ్య ఉంటా గ్రామానికి సేవ చేస్తా అని మహా లింగపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి అన్నారు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మహిళలు, నాయకులు, యువకులతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. గత ఏడు సంవత్సరాల నుంచి గ్రామ అభివృద్ధితోపాటు సేవా కార్యక్రమాలు చేస్తున్నానని గుర్తు చేశారు. సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ మెడికల్ క్యాంపులు, పిల్లలకు, గర్భిణి మహిళలు, వృద్ధులకు ప్రత్యేక ఆరోగ్య సేవలు పోషకాహారం అందజేస్తానన్నారు. కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. వ్యవసాయ ఆధునీకరణకు పూర్తి సహకారం, రైతులకు అవసరమైన సమాచారం, సౌకర్యాలు, పంటలు, పశువులకు అవసరమైన సేవల కల్పన, అంగన్వాడీ, బాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో ప్లే గ్రౌండ్ అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానన్నారు. గ్రామంలో ముఖ్య ప్రాంతాలు, సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సభలు కచ్చితంగా నిర్వహణ అందరికీ పాల్గొనే అవకాశం కల్పిస్తానన్నారు. స్మశాన వాటిక పూర్తిస్థాయి అభివృద్ధి సరైన మౌలిక వసతుల ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న మంచినీటి బావులు అన్నింటికీ పైకప్పు, ఇనుప జాలీలతో నిర్మిస్తానన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో సమస్యలపై తక్షణమే స్పందిస్తానన్నారు. కొత్త డ్వాక్రా భవన నిర్మాణం చేపడతామన్నారు. జడ్పిహెచ్ఎస్, గ్రామపంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్, ప్రింటర్ సదుపాయం కల్పిస్తానన్నారు. స్కూల్ భవన అప్గ్రేడేషన్, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తానన్నారు. కాలనీ వారిగా అండర్ గ్రౌండ్ సేకరణకు పూర్తి ఏర్పాట్లు చేస్తారన్నారు. పాత 11 కెవి విద్యుత్ స్తంభాల తొలగింపు, మార్పులు చేస్తానన్నారు. అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, సోలార్ స్ట్రీట్ లు లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి కాలనీలో మెరుగైన రోడ్లు, గ్రామ దేవాలయాల పునరుద్ధరణ, ప్రతి కుల సంఘానికి పక్క భవనాలు నిర్మించి తీరుతానన్నారు. కాలనీ పేర్లు నెంబర్లు స్పష్టంగా ఏర్పాటు చేస్తానని, గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దడం, గ్రామంలో బస్టాపు నిర్మాణం, ప్రతి గల్లీలో ప్రభుత్వం ద్వారా సిసి రోడ్లు నిర్మిస్తానని గ్రామస్తుల సమక్షంలో సర్పంచ్ అభ్యర్థి మాచన్నగారి రాఘవేందర్ హామీ ఇచ్చారు.



## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందాకు మరకత శివాలయానికి ఆహ్వానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందాను శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మరకత శివాలయానికి ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకరరాజు స్వామి నగరంలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. సమయం చూసుకొని తప్పకుండా శివాలయానికి వస్తానని ఆమె తెలిపినట్టు కమిటీ చైర్మన్ పేర్కొన్నారు.



# కే పి హెచ్ బి లో గంజాయ్ అమ్ముతున్న యువకుడి అరెస్ట్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 11 హైదరాబాద్ కె పి హెచ్ బి కాలనీలోని రోడ్ నెంబర్ 2 లో అక్రమంగా మహారాష్ట్ర నుండి గంజాయి తీసుకువచ్చి అమ్ముతున్న యువకుడిని కెపిహెచ్ బి పోలీసులు అరెస్టు చేశారు. రాజీవ్ గృహకల్ప కు చెందిన మహమూద్ హారిఫ్ 20 సంవత్సరాల యువకుడు చదువు మానేసి జులాయిగా తిరుగుతూ గంజాయి వ్యాపారంలోకి దిగాడు. మహారాష్ట్రలోని పర్భాని నుండి 1200 గ్రాముల గంజాయిని 16 వేలకు కొనుగోలు చేసి కెపిహెచ్ బి రోడ్ నెంబర్ 2లో ఒక వసతి గృహంలో ఉంటూ కాలేజీ పిల్లలకు సప్లై చేస్తున్నాడు. అనే సమాచారం మేరకు కూకట్ పల్లి పోలీసులు అతనిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని విచారించి గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. ఎక్కడైనా గంజాయి విక్రయాలకు పాల్పడిన చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

# జంగిలి లక్ష్మి అంజయ్య ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో జంగిలి లక్ష్మి అంజయ్య ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన జంగిలి లక్ష్మి అంజయ్య మాట్లాడుతూ స్థానికంగా ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే జిల్లాలు, రాష్ట్ర, దేశం అభివృద్ధి చెందినట్టు అని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ లక్ష్మీ అంజయ్య అని పిలిస్తే పలుకుతానాన్ని సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు.వెనుగుమట్ల గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

# నాంసాని లక్ష్మీ రాజ్ కుమార్ లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధిజగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తిరుమలపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నాంసాని లత రాజ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో కలిసి డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి నాంసాని లత రాజకుమార్ ఉదయం నుండి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున స్థానికంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ అండదండలతో అభివృద్ధిలో దూసుకుపోదామని మీ ఓటు లేడి పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లని వేడుకున్నారు.



## ప్రజలే నా బలం బలగం: మాసాని గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బద్రి అర్చన ప్రభు గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ప్రజలే నా బలం బలగం అని మాసానిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బద్రి అర్చన ప్రభు గౌడ్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో అనుచరులతో కలిసి ర్యాలీ, ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి గ్రామానికి మేలు చేసే వారికి ఓటు వేయాలని అభ్యర్థించారు. తాను చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కుటుంబ సభ్యురాలిగా అందుబాటులో ఉండి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. తన భర్త రెండుసార్లు వార్డు సభ్యుడిగా, ఒకసారి ఉప సర్పంచ్ గా గ్రామానికి సేవలు అందించారని గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇవ్వండి. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె అన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అదే విధంగా తమ ప్యానెల్ నుంచి పోటీ చేస్తున్న వార్డు సభ్యులందరినీ అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరారు.గ్రామంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని గ్రామస్తుల సమక్షంలో చెప్పారు. ఇంటింటికి తిరుగుతూ ఆశీర్వదిస్తే ప్రజాసేవ చేస్తానన్నారు. సమస్యలు తెలిసిన వ్యక్తిగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉండి, గ్రామ స్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పంచాయతీ అభి వృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, గ్రామ ప్రజల అందరికీ సేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొ న్నారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తు పై ఓటు వేసి అత్య ధిక మెజారిటీతో గెలిపించాలని, తన గెలుపు కోసం శ్రేయోభిలా షులు, ఓటర్లు ప్రతి ఒక్కరూ సహ కరించాలని ఆమె కోరారు.

## నాయకురాలిగా కాకుండా.. గ్రామానికి సేవకురాలిగా పని చేస్తా: లక్ష్మారెడ్డిగూడా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నారేగూడెం దివ్య గోవర్ధన్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):నాయకురాలిగా కాకుండా.. గ్రామానికి సేవకురాలిగా పని చేస్తానని లక్ష్మారెడ్డిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నారేగూడెం దివ్య గోవర్ధన్ అన్నారు. గురువారం ఆమె ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని మండలంలోని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఓటర్ని కలుస్తూ సర్పంచిగా అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడూ తాము ముందు ఉంటామని ఓటర్లకు వివరిస్తున్నారు. తమ కుటుంబానికి సర్పంచిగా అవకాశం ఇస్తే గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తమ ప్రచారంలో ఓటర్లు తమకు ఇంత పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. తమ ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా గ్రామస్తుల సమక్షంలో నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులంతా తమకే బ్రహ్మరథం పడుతున్నారని సర్పంచ్ అభ్యర్థి దివ్య గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు.



## కోట వెంకటాపురం గ్రామాన్ని
### అభివృద్ధి చేయడానికి ఒక అవకాశం ఇవ్వండి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):గత రెండు సంవత్సరాలుగా సర్పంచ్ పదవి లేకున్నా గ్రామ సిబ్బంది తోటి కలిసి ప్రతి పనిలో ఉంటూ మన ఊరి అభివృద్ధి కోసం పని చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం వాటర్ ప్లాంట్ అయిన ఇందిరమ్మ ఇండ్లైన కొత్త రేషన్ కార్డ్ అయిన పింఛన్లైన ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అయినా కులాలు పార్టీలు అనే బేధాలు లేకుండా ఒక మంచి మనసుతో ఏమీ ఆశించకుండా అవినీతి లేకుండా ఊరి మంచి కోసం మన కోసం పనిచేస్తున్నాను.నాకు పదవి మీద వ్యామోహం లేదు పదిమందికి మంచి చేయాలి అనే లక్ష్యంతో పార్టీలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని మీ ముందుకు వచ్చాను.కావున ఈసారి నాకు అవకాశం ఇవ్వండి మన ఊరి అభివృద్ధిని నా భుజాల మీద వేసుకొని పని చేస్తాను.మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి మన ఊరు ఐకమత్యాన్ని చూపిద్దాం.అందరం కలిసి మెలిసి ఉందాం.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించారు.ఈ సందర్భంగా సీపీ నమలికొండ,జఫర్ ఘడ్,ఇల్లందు,పర్వతగిరి,కల్లెడ,వడ్లకొండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నుల లపై పోలీసు కమిషనర్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు.సీపీ వెంట డిసిపిలు అంకిత్ కుమార్,రాజమహేంద్ర నాయక్,ఏసీపీ వెంకటేష్,నర్సయ్య,నాగయ్య తో పాటు స్థానిక ఇన్స్ స్పెక్టర్లు,ఎస్. ఐలు పాల్గొన్నారు.

## అధ్యక్షులను నియమించాలని హై కమాండ్ ను కోరుతున్నాను



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):త్వరలోనే గ్రేటర్ వరంగల్ హైదరాబాద్ అధ్యక్షులను త్వరలోనే నియమించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ...ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో డి సి సీ నియామకం తర్వాత రేపు కార్పొరేషన్ ఎలక్షన్ ఏప్రిల్ లో తర్వాత ముగియన్నది దాని దృష్టిలో పెట్టుకొని గ్రేటర్ హైదరాబాద్ వరంగల్ ఎలక్షన్ వచ్చే సంవత్సరంలో మేయర్ సీట్లను కైవసం చేసుకోవాలంటే తప్పకుండా గ్రేటర్ అధ్యక్షులను నియమించాలి కోరారు రేపు జరగబోయే కార్పొరేటర్లు గుర్తించే గ్రేటర్ హైదరాబాద్ వరంగల్ ఎలక్షన్ లో అధ్యక్షుల పాత్ర కీలకం మనీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు.

## కవితను కుక్కతో పోల్చిన కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం.



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 11 హైదరాబాద్ ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పై చేస్తున్న విమర్శలతో ఆ పార్టీ నేతలు ఎదురుదాడి ప్రారంభించారు. అనూహ్యంగా తీవ్ర విమర్శలతో విరుచుకుపడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కవితను కుక్కతో పోల్చి విమర్శలు చేశారు. హరీశ్‌రావుపై లేని పోని నిందలు వేసి పార్టీ నుండి వెళ్ళగొట్టి%ౡ% రేవంత్ రెడ్డితో కలిసి కేటీఆర్‌ను జైలులో వేసి.. తెలంగాణను దోచుకోవడానికి కవిత చూస్తోందని ఆరోపించారు. అన్ని మీడియా చానళ్లను పిలిచి సమావేశం పెట్టిన మాధవరం కృష్ణారావు తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.కవిత హైదరాబాద్ ఎమ్మెల్యేలను బీటీ బ్యాచ్ అని విమర్శించారు. ఉద్యమం చేయకుండానే తెలంగాణ వచ్చిన తర్వాత పార్టీలోకి వచ్చి పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. ఇది మాధవరంకు ఆగ్రహం తెప్పించింది. హైదరాబాద్ ఎమ్మెల్యేల పై గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని నీ గురించి చెబితే తల ఎక్కడ పెట్టుకుంటావో తెలియదన్నారు. బట్టల షాపులు, బంగారు షాపులను ఎవర్ని వదలకుండా దోచుకున్నావు%ౡ% నువ్వునన్ను విమర్శిస్తావా? నీ అత్తగారి ఊర్లో గెలవడం చేతకాని నీవు మాపై మాట్లాడుతావా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర హీనురాలు కవిత మా పై మాట్లాడే అర్హత లేదన్నారు.తెలంగాణ తెచ్చిన కేసీఆర్ కోసం హైదరాబాద్ ఎమ్మెల్యే లు కలిసి కెసిఆర్ తో నడుస్తున్నామని.. నగరంలో ఉండే ఎమ్మెల్యేలు బీ.టీ బ్యాచ్ అని ఎమ్మెల్సీ కవిత అంటుందా అని మండిడ్డారు. ఉద్యమంలో పనిచేయకపోయేనా తాము అందరం తెలంగాణ కోసం పని చేశాం.. తెలంగాణ చరిత్ర ను లిక్కర్ పేరుతో నాశనం చేసిదంని కవితపై విరుచుకుపడ్డారు. చివరకు ఇంట్లో కుక్క పేరు విస్కీ అని పెట్టుకున్నారని.. మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన నన్ను అనే స్థాయి నీకు లేదన్నారు. నీ లాంటి కుక్కలు చాలామంది ఇక్కడికి వచ్చి మెరిగి పోయారు.. కేసీఆర్ పై అభిమానంతో మా ఎమ్మెల్యేలు మాట్లాడటం లేదన్నారు.నీ బండారం బయట పెడితే తెలుస్తుంది.. ఏ బంగారం షాపు వదలలేదని .. బాలానగర్ లో కవిత భర్త కబ్జాల చిట్టా ఉందని స్పష్టం చేశారు. ఓవర్ ల్యాప్ ల్యాండ్ ని%ౡ%.పార్టీ పేరు చెప్పుకొని క్లియర్ చేసుకున్నావు.. మర్యాదగా చెపుతున్న జాగ్రత్త గా మాట్లాడు అని హెచ్చరించారు. ఇంకో సారి మా పార్టీ పై కానీ మా ఎమ్మెల్యే ల పై కానీ మాట్లాడితే ఊరుకోనన్నారు. మాధవరం ఈ విధంగా మాట్లాడటానికి పై స్థాయి నుంచి అనుమతి వచ్చి ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న ఏరవేణి లక్ష్మీ రమేష్

జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధిజగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎదవేణి లక్ష్మీ రమేష్ ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నారు. తిరుమలాపురం గ్రామ అభివృద్ధి జరగాలంటే కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను లక్ష్మి రమేష్ కోరుకుంటున్నారు



## సర్పంచ్ గా గెలిపిస్తేగ్రామాన్ని అభివృద్ధి చేస్తా బిఆర్ఎస్ అభ్యర్థి గోరటి వెంకటేశం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:నంది వనపర్తి గ్రామ ప్రజలు ఆశీర్వదించి, ఆదరించి, సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి దిశగా, ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని బిఆర్ఎస్ అభ్యర్థి గోరేటి వెంకటేశం పేర్కొన్నారు. గురువారం మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి గోరేటి వెంకటేశం మాట్లాడుతూ గ్రామానికి, గ్రామ ప్రజలకు, సేవ చేయాలనే సంకల్పంతో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా నిలిచానని తెలిపారు. గ్రామంలో ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం తన లక్ష్యమని తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో తీసుకువస్తానని, అందుకు కావలసిన శిక్షణ ఏర్పాట్లు, చేస్తానని తెలిపారు. కుట్టు మిషన్, వస్త్రాలు, చేతి పనులు, మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అన్ని రంగాలలో నైపుణ్యాన్ని ప్రదర్శించే శిక్షణ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ప్రత్యేక కంప్యూటర్ విద్య శిక్షణ కోసం ప్రతి కమ్యూనిటీ హాల్లో కంప్యూటర్ల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఓటర్లు అందరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.